


నవభూమి
జిల్లా అనుబంధం
1 ఏప్రిల్ ,2025 మంగళవారం| పేజీలు:4
www.epaper.navabhoomi.in


## హెచ్‌సీయూ వ్యవహారంలో బిగ్ ట్విస్ట్..

# కలకలం సృష్టిస్తోన్న లేఖ

❑ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 31:** హెచ్‌సీయూ భూముల వేలం వేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ నిర్ణయంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో హెచ్‌సీయూ విద్యార్థుల వరుస ఆందోళనలు, ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ అధినేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాంటి వేళ.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ భూముల వ్యవహారంలో మరో లేఖను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సోమవారం బయటపెట్టింది. 2004లోనే ఆ భూమిని ప్రభుత్వానికి హెచ్‌సీయూ అప్పగించింది. ఆ సదరు డాక్యుమెంట్‌పై అప్పటి రిజస్ట్రార్ నరసింహులు సైతం సంతకం చేసి ఉంది. 534.28 గుంటల భూమిని నాటి ప్రభుత్వానికి నాటి రెవెన్యూ ఉన్నతాధికారులు అప్పగించారు. అయితే అందుకు ప్రతిగా గోపనపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 36లో 191 సర్వే నెంబర్ 37లో 205 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించినట్లు.. ప్రభుత్వం విడుదల చేసిన లేఖలో స్పష్టంగా ఉండడం గమనార్హం. అయితే కంచ గచ్చిబౌలిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు వేలం వేయ్యాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయిచింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా హెచ్‌సీయూ విద్యార్థులు వరుస ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో సోమవారం ఉదయం తెలంగాణ భవన్‌లోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో విద్యార్థులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి ఆందోళనకు కేటీఆర్ మద్దతు ప్రకటించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి పర్యావరణాన్ని అందిస్తున్న ఈ భూములను విక్రయించడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అలాగే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ భూములను వేలం వేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సూచించారు.

## అప్పుడే సీఎం రేవంత్ రెడ్డి

# కన్ను పడింది

❑ కేటీఆర్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 31:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సెల్యూట్ అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఆస్తులు అమ్మి.. అప్పులు తేవడమే పనిగా పెట్టుకున్నారనంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో హెచ్‌సీయూ విద్యార్థులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో చోటు చేసుకొంటున్న పరిణామాలను కేటీఆర్‌కు వారు వివరించారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ విద్యార్థులకు ఆయన తన మద్దతు ప్రకటించారు. అనంతరం కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీలో 45 వేల ఎకరాలు అమ్ముకోబోతున్నప్పుడు.. హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాలు ఎందుకు? అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. హెచ్‌సీయూ వ్యవహారంపై కేంద్రాన్ని రాజ్యసభలో ప్రశ్నిస్తామన్నారు. అవసరమైతే.. ఈ అంశంపై కోర్టుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అయినా.. కేంద్రీయ విద్యాలయంపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం ఏంటంటూ రేవంత్ సర్కార్‌ను నిలదీశారు. అయితే హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క.. ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఛానల్ ఫాలో అవ్వండి అరెస్ట్ అయిన ఇద్దరు విద్యార్థుల ఆచూకీ ఎక్కడో డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్‌సీయూ వ్యవహారంపై బీజేపీ, కమ్యూనిస్టులు తమ వైఖరిని చెప్పాలని నిలదీశారు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అని ఆయనే చెప్పాడని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. హెచ్‌సీయూలో ఫుట్ బాల్ ఆడినప్పుడే రేవంత్ కన్ను భూములపై పడిందని పేర్కొన్నారు. కోర్టుకు సెలవు దినాలు చూసుకుని.. ప్రభుత్వం ఈ భూములను చదును చేస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూలో కాంగ్రెస్ చేస్తోన్న అరాచకం.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కన్పించటం లేదా? అంటూ కేటీఆర్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. గతంలో హెచ్ సీ యూకు రెండు సార్లు వచ్చిన రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడరంటూ నిలదీశారు. ముంబయి, ఛత్తీస్‌గఢ్ అడవులపై మాట్లాడే రాహుల్ గాంధీ.. హైదరాబాద్ గురించి ఎందుకు మాట్లాడరంటూ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉద్యమాన్ని మలినం చేసే మూరు?డు రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. విద్యార్థుల ఉద్యమానికి రాజకీయాలను ఆపాదించాలనుకోవటం లేదన్నారు. అందుకు రాజకీయ పార్టీగా తాము క్యాంపస్‌కు పోవటం లేదని తెలిపారు. హెచ్‌సీయూ భారతదేశానికే తలమానికమని పేర్కొన్నారు. సంబంధం లేకున్నా.. హెచ్‌సీయూ భవిష్యత్ కోసం విద్యార్థులు పోరాటం చేస్తున్నారని వివరించారు. %ఎజఖ% విద్యార్థుల తెగువ పోరాట స్ఫూర్తి గొప్పదిని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. వందల జేసీబీలతో ప్రభుత్వం అరాచకం సృష్టిస్తుంది ఆరోపించారు. 2,600 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో హెచ్‌సీయూ ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంక్రీటు జంగిల్ మధ్యలో పచ్చదనంతో %ఎజఖ% పశ్చిమ హైదరాబాద్‌కు ఊపరి పోస్తోందన్నారు. అయినా పర్యావరణ పరీక్షలు చేయకుండా 400 ఎకరాలను ఎలా అమ్ముతారంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు.



## సెంట్రల్ యూనివర్సిటీ వద్ద

# యుద్ధ వాతావరణం

- ❑ ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మకు శవయాత్ర
- ❑ మెయిన్ గేట్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు
- ❑ పలువురు ఏబీవీపీ నాయకులు, విద్యార్థుల అరెస్టు
- ❑ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల ఆందోళన
- ❑ ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రకటన

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 31:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద యుద్ధ వాతావరణం నెలకొంది. ఒకవైపు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు, ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగుల ర్యాలీలు, నిరసనలు, ఆందోళనలు... మరోవైపు భూమిని చదువు చేసే పనులు వేగవంతం, భారీగా మోహరించిన పోలీసులు, నిరసనలు, ఆందోళనల అణచివేత... సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఒక్క ఇంచు భూమి కూడా వదిలేది లేదని విద్యార్థులు హెచ్చరిస్తుంటే మరోవైపు ఆ 400 ఎకరాలు భూమి తమదేనని ప్రభుత్వం ప్రకటించడంతో అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. వివరాలలోకి వెళితే..

రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి సర్వే నెంబర్ 25 లోని 400 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల టీజీఐఐసీకి కేటాయించింది. ఈ భూమిని అభివృద్ధి చేసి ఐటీ సంస్థలు, ఇతర అవసరాల కోసం కేటాయించడానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. రెండు రోజుల క్రితం ఈ ప్రాంతంలో జెసిబి యంత్రాలతో రాళ్లు, చెట్లు తొలగించి చదును చేయడానికి పనులు ప్రారంభించడంతో సెంట్రల్ యూనివర్సిటీ ఏబీవీపీ విద్యార్థులు అడ్డుకున్నారు. ప్రభుత్వం వెనక్కు తగ్గకుండా ఆ పనులను మరింత వేగవంతం చేయడంతో ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులతోపాటు ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ర్యాలీలు తీసి నిరసన తెలిపారు. రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసి మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.




ఏబీవీపీ నాయకుడు రోహిత్ బొందుగులపై పోలీసులు దాడి చేయడంతో దవడకు గాయమైందని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. సోమవారం ఏబీవీపీ నాయకులు, ఇతర విద్యార్థులు కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గడ్డి బొమ్మతో శవయాత్ర నిర్వహించి మెయిన్ గేట్ వద్ద దగ్ధం చేయడానికి ప్రయత్నించగా భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ వినీత్, అడిషనల్ డీసీపీ జయరామ్ హెచ్సీయు వద్దకు చేరుకుని పరిస్థితులను ఆరా తీశారు. ప్రధాన ద్వారానికి తాళం వేసి గుర్తింపు కార్డులను పరిశీలించి లోపలికి పంపించారు. పోలీస్ గో బ్యాక్ అంటూ విద్యార్థులు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు పలు ఆరోపణలు చేశారు. అయినప్పటికీ విద్యార్థులు, ఉద్యోగుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటు పోలీసుల అణచివేత అటు విద్యార్థుల ఆందోళనల మధ్య సెంట్రల్ యూనివర్సిటీలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది

## పాపన్నపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు



**పాపన్నపేట: నవభూమి:** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ పర్వదినాన్ని ముస్లిం సోదరులు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లోని ఈద్గాలలో ఈద్ నమాజ్ ను ఆచరించారు. మండలంలోని యూసుఫ్ పేట, నాగ్సాన్ పల్లి, పాపన్నపేట, అన్నారం, చిత్రియాల్, కొడుపాక, కొత్తపల్లి, కుర్తివాడ తదితర గ్రామాల్లో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ జరుపుకున్నారు. గత 29 రోజులుగా పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించి సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మజీద్ కమిటీలు, పలు పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**రామకృష్ణాపూర్-నవభూమి-** ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ వేడుకల్లో పట్టణంలోని స్థానిక ఈద్గా యందు ప్రత్యేక ప్రార్థన లో సోమవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు,ముస్లిం సోదరులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## సగినేనిపల్లి గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు పాల్గొన్న, ముస్లిం సోదరులు

**వీపనగండ్ల ఏప్రిల్ 1 నవభూమి-** వీపనగండ్ల మండలం సగినేనిపల్లి గ్రామంలో మసీదు ఈద్గల్ దగ్గర రంజాన్ సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఒకరికి ఒకరు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు ముస్లిం మైనార్టీ మత పెద్దలు, మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు ముస్లిం మైనార్టీ పెద్దలు.ఈ కార్యక్రమంలో ఎండి ఖాసీం,షాల్మియా, మైనో దిన్, మత పెద్దలు, చిన్నారులు,



# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట ఏప్రిల్ 1 నవభూమి-** ముస్లింల పవిత్ర రంజాన్ సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం రాత్రి నెలవంక కనిపించడంతో ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకున్నారు. గత 30 రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన అనంతరం సోమవారం రంజాన్ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ వేడుకలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎక్కువ దేశాలు రంజాన్ పండుగను జరుపుకుంటాయని పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రశాంతత పవిత్ర మనసుతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త చెప్పిన మార్గంలో నడవాలని సహనం కలిగి ఉండాలని కోరారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వెంట ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కీ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్, టిఆర్ఎస్పా ర్టీ జిల్లా నాయకులు రాజిరెడ్డి, మాధవరెడ్డి, ఎర్ర యాదగిరి, క్రాంతి, డిష్ రాజు, లక్ష్మీనారాయణ, నాగరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నియమతుల్లా, షకీల్ అహ్మద్, రబ్బాని, రహీముద్దీన్ తోపాటు ముస్లిం మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విశ్వజనీన విద్యకు ఉరితాడు:

# హెచ్‌సీయూ భూముల వేలంపై టీపీటీఎఫ్ ఆందోళన

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని విరమించుకోవాలి
- పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూముల వేలాన్ని అడ్డుకున్న ముఖ్యమంత్రి
- ఇప్పుడు అదే భూములను వేలానికి పెట్టడం విడ్డూరం
- ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాన్ని మానుకోవాలి
- విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్





**మహబూబాబాద్ టౌన్ మార్చి 31, నవభూమి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ వేలం విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ చేయడమే కాకుండా సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తుందని, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూముల వేలాన్ని అడ్డుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే భూములను వేలానికి పెట్టడం విడ్డూరంగా ఉందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని, ఈ విధానాన్ని ఖండిస్తున్నామని బలాస్టి రమేష్ అన్నారు. విద్యార్థులపై పోలీసుల దాడిని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు.

**విద్యా సంస్థల పరిరక్షణకు పిలుపు:**

1974 అక్టోబర్ 2న స్థాపితమైన హెచ్‌సీయూ, నాణ్యమైన విద్య, జాతీయ సమైక్యత, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచిందని బలాస్టి రమేష్ గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ భూములను కేటాయించాయి. కానీ ఈనాటి ప్రభుత్వం వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూడటం సరికాదు. ప్రభుత్వ భూములను వేలం వేసే విధానాన్ని విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.

**భవిష్యత్ ప్రమాదాలపై హెచ్చరిక:**

మారుతున్న సామాజిక అవసరాల దృష్ట్యా నూతన కోర్సులు పెరుగుతున్న తరుణంలో, ఈ భూములను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం వల్ల రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యా రంగంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం కష్టతరమవుతుందని హెచ్చరించారు. ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే చర్య. విద్యా సంస్థల స్వయం పరిపాలనను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఐక్య పోరాటానికి పిలుపు:**

ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడాలని బలాస్టి రమేష్ కోరారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఇది కీలక సమయం. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళనలు చేయకుండా అడ్డుకోవడం అనైతికమని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, లింగారెడ్డి, వై. యాకయ్య, కదిరె ప్రభాకర్, సజ్జనం విద్యాసాగర్, నాయకులు ఏ. గోవర్ధన్, పి. రమేష్, గంధసిరి మురళి తదితరులు పాల్గొన్నారు

## కల్వరాల గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు, పాల్గొన్న మైనారిటీ నాయకులు



**వీపనగండ్ల ఏప్రిల్ 1 నవభూమి -** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో రంజాన్ నెల మాసంగా ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఉపవాసంతో ప్రార్థనలు చేశారు. అలాగే ఈదుల్ ఫితర్ పండగ సందర్భంగా గ్రామంలో ముస్లిం సహెూదరులు భక్తిశ్రద్ధలతో నమాజ్ చేసుకొని పండుగ వేడుకలు జరుపుకున్నారు. వేడుకలకు గ్రామ పెద్దలు మరియు చిన్నారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. సర్దార్, సయ్యద్ జావిద్ అలీ, ఎండి.నయు, ఎండి.గాఫర్, ఎండి. రషీద్, ఖాదర్ బాషా, అఖిల్ ఖాజా, మొయినుద్దీన్, ఎండి ముజీబ్, చిన్నారులు, తదితరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు

## రాయపర్తి మండల కేంద్రంలో రంజాన్ పర్వాదినాన ప్రత్యేక ప్రార్థనలలో ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి మార్చి 31 (నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలోని మసీద్ గడ్డ లో నెలరోజుల భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీ మణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి దయాకర్ రావు రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయి. తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోంది. ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అన్ని రేషన్ షాపులకు చేరిన సన్న బియ్యం

**నవభూమి ,ఎర్రుపాలెం,మార్చి 31:** తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించనున్న సన్న బియ్యం మండల పరిధిలోని అన్ని రేషన్ షాపులకు ఇప్పటికే చేరాయని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.మండలంలో మొత్తం 28 రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం లబ్ధిదారులకు అందించనున్నట్టు తాసిల్దార్ తెలిపారు.రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందించనున్నది.

## రాయపర్తి మసీదు గడ్డ విద్యానగర్ మస్జీద్‌లో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ వేడుకలు











**రాయపర్తి మార్చి 31 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో గత నెల రోజులుగా మస్జిదే- నూర్ మరియు అలంగిరి మజీద్ లలో మరియు రాయపర్తి మండల కేంద్రంలో ముస్లింలందరూ మరియు మండలంలోని వివిధ గ్రామాల ముస్లింలందరూ 30 రోజులుగా కఠిన ఉపవాస దీక్ష ముగిసిన అనంతరం ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థనలో రాయపర్తి మండల కేంద్రంలోని మసీదు గడ్డ విద్యానగర్ లోని గత వైభవం మరియు పూర్వ చరిత్ర ఉన్నటువంటి మసీదులో సుఖసంతోషాలతో ప్రార్థనలు చేయడం జరిగింది. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆనందాలతో అదింగనం చేసుకోవడం జరిగింది . ముస్లిం సోదరులందరూ ఐక్యమత్యంతో ఉండాలని మన పూర్వ కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ముస్లిం సోదరులపై ఉందని మరియు అల్లా మార్గంలో నడవాలని మరియు ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన విధంగా ప్రార్థనలు చేయాలని మౌలి సాహెబ్లు ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల ముస్లిం సోదరులు ప్రార్థనకు హాజరు కావడం జరిగింది .ఇదేవిధంగా ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మసీదులన్నింటికీ రంజాన్ తోఫా అందించిన పూర్ణచంద్రారెడ్డి

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 31 :** మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులుయరమల పూర్ణచంద్ర రెడ్డి తనసొంత ఖర్చులతో మండలంలో ఉన్న 12 మసీదుల ఇమామ్ లకురంజాన్ తోఫా అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగాఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ జానీ భాష ఆధ్వర్యంలో అన్ని మసీదులకు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, ఫారుక్, ఎర్రుపాలెం టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,ముస్లిం ఐక్య సంఘం కమిటీ అధ్యక్షులు షేక్ భాషిత్ అలీ,సెక్రటరీ మహమ్మద్ రఫీ,సలాం, సమీర్, ముస్లిం సోదరులు,పెద్దలు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మత సామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ - ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**రాయపర్తి మార్చి 31( నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీరాజేందర్ రెడ్డి వర్ధన్నపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మరియు మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన కుటుంబ ఆతిథ్య విందులో పాల్గొన్నారు,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,పూల మాల లు,శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిపవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈరోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రేడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు,ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామ్రాస్యం వెలువరిస్తూ ఉంటాయాన్ని,తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మైనారిటీ సోదరులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజ హితానికి వెలుగులు

### రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన దొండపాటి

**జూలురుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)-** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) ముస్లిం ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం స్థానిక పాత్రికేయులు షేక్ సిద్దిక్ గృహంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటికీ ఆచరణీమని అన్నారు.సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతీకగా నిలిచాయన్నారు.దేవుని పట్ల భక్తి విధేయతలు,మానవుల పట్ల సోదర భావం, పేదల పట్ల దయ కరుణ కలిగి వుండాలని ఆయన బోధించారని వాటి ఆచరణతో మెరుగైన మానవ సమాజం ఏర్పడుతుందని అన్నారు